పింఛన్ల రద్దుకు నిరసనగా సిపిఐ భిక్షాటన..

పీకేసిన పింఛన్‌లను వెంటనే పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన వృద్ధాప్య, వితంతు, వికలాంగుల ఒంటరి మహిళల తదితర సామాజిక భద్రత పింఛన్లను పునరుద్ధరించాలని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకటశివ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద వినూత్న నిరసన భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పింఛన్‌లు రద్దు వల్ల మాకు బిక్షాటన తప్ప మరో మార్గం లేదంటూ పలువురు వృద్దులు భోజనం గిన్నెలతో భిక్షాటన చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటశివ మాట్లాడుతూ కొత్త పింఛన్లు ఇవ్వాలంటే పాత పింఛన్లను ఆరంచెల అడ్డగోలు విధానాలతో రద్దు చేస్తూ నోటీసులు జారీ చేయడం దారుణమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత ఏడాది కూడా అనేక మందివి పింఛన్లు తొలగించారని, ఈ ఏడాది కూడా ఈ ఆరెంచల ప్రక్రియ ద్వారా ఆరునెలల కాలంలో విద్యుత్ మీటర్ రీడింగ్ 300 యూనిట్లు దాటినా, చిన్న ఇంటి పైన రేకులు వేసి గది నిర్మాణం చేపడితే అది వెయ్యి చదరపు అడుగులు దాటినా సామాజిక పింఛన్లు తొలగిస్తూ నోటీసులు జారీ చేయడం సమంజసం కాదన్నారు. ఒక్క కడప నగరంలోనే 5000 మందికి పైబడి పింఛన్లు రద్దు చేయడానికి నోటీసులిచ్చి కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరగండని పింఛన్దారులను రోడ్డెక్కేలా చేయడం దారుణమన్నారు. న్యాయ సమ్మతం కాని ఆంక్షలను భూతద్దంలో వెతికి ఎన్నో ఏళ్లగా పింఛన్ పొందుతున్న వారు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. అవ్వ తాత అంటూ ముద్దు ముద్దుగా పిలుస్తూనే సియం పుట్టినరోజు నాడు కేక్ కట్ చేసినంత తేలికగా భారీగా పింఛన్ల కోతకు శ్రీకారం చుట్టడం దారుణమన్నారు. ఏళ్ల తరబడి పెన్షన్ పొందుతున్న దివ్యాంగులు వెంటనే సదరన్ సర్టిఫికెట్లు తెస్తేనే పింఛన్ లేకపోతే రద్దవుతుందని నోటీసులు ఇవ్వడంతో పట్టుమని పది నిమిషాలు కూడా కదలలేని వికలాంగులు గంటల తరబడి కార్యాలయాల చుట్టూ ఎలా తిరుగుతారన్నారు. ఇద్దరికీ కొత్తగా పింఛన్లు ఇవ్వడం.. నలుగురికి తీసివేయడం ఇదేనా జగన్ మార్క్ సంక్షేమమని మండి పడ్డారు. అడ్డగోల నిబంధనలతో సంక్షేమ పథకాలలో కోత విధించే ఆరంచెల విధానాన్ని, సంభందిత జీవో నెంబర్ 174 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దయిన పింఛన్లపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాంటే కలెక్టర్లు.. ప్రెస్ మీట్ పెట్టి తిట్టండని జగన్ అన్న మాటలు ముఖ్యమంత్రి స్థాయికి తగదన్నారు. జగన్ పాలన వైఫల్యాలపై, సామాజిక భద్రత పింఛన్లు రద్దుపై ఎమ్మెల్యేల గడప గడప కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను నిలదీయాలన్నారు. ఆంక్షలును పక్కనపెట్టి పాత పింఛన్‌లను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.కృష్ణమూర్తి, ఎల్.నాగసుబ్బారెడ్డి, సి.సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్, నగర సహాయ కార్యదర్శులు కేసీ బాదుల్లా, యు.మద్దిలేటి నగర కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి, సావంత్ సుధాకర్, ఓబులయ్య, పగడపూల మల్లికార్జున, వడ్ల భాగ్యలక్ష్మి, ఆర్.బాబు, మునయ్య, నాగరాజు, టి. భాషా, సోమారపు సుబ్బరాయుడు, నారాయణ, పుష్పరాజు, దస్తగిరి, నాగరాజు, వలరాజు, సుబ్బరాయుడు, మైనుద్దీన్, పుల్లయ్య, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని హైదరాబాద్‌లోని తన నివాసంలో కడప టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో నారా లోకేష్ త్వరలో చేపట్టబోయే పాదయాత్ర నిమిత్తం హైదరాబాద్ తన నివాసం వద్ద వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతన్న పరిమాణాలు, అరాచకాలు, యువత చెడు అలవాట్లకు, మత్తుకు ఎలా బానిసవుతున్నారో, ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోతున్నారని, నేను చేపట్టబోయే పాదయాత్ర ముఖ్యంగా యువత, విద్యార్థుల భవిష్యత్ కోసం అని, యువత, విద్యార్థులు, సమాజం బాగుపడాలంటే అది టీడీపీ, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అయిన తరువాతే సాధ్యమన్నా రు. ప్రతి ఒక్కరు టీడీపీ విజయం కోసం ప్రతి కుటుంబాని కలసి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, దౌర్జన్యలను, వైఫల్యాలను, అన్యాయలను, ప్రస్తుతం జరిగే పరిస్థితులను ప్రజలకు బాగా వివరించి టీడీపీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఎస్.ఎఫ్.నగర అధ్యక్షుడు అనిల్, ఎస్సి సెల్ నగర కార్యదర్శి బిల్లా నవీన్, ఎస్టీ సెల్ నగర ఉపాధ్యక్షుడు కనూరు నాగార్జున, కార్తిక్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో డిజిటల్ విప్లవం

విశాలాంధ్ర-కాశినాయన : ప్రభుత్వ పాఠశాలలలో డిజిటల్ బోధనకు ప్రభభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రధానోపాధ్యాయులు రవీంద్ర బాబు, రాష్ట్రపతిఅవార్డు గ్రహీత దాదాపీర్ పేర్కొన్నారు. కాశినాయన మండలంలోనిరెడ్డి కొట్టాలప్రాథమికోన్నతపాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ మూల గురమ్మ, పి.సి.ఛైర్మన్ రమాదేవిల చేతుల మీదుగా బుధవారం ట్యాబ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వపాఠశా లలో చదివే 8వతరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్ లను అందజేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వపాఠశాలలలో సైతం చదివే పేదవిద్యార్థులు ట్యాబ్ లద్వారా చదువుకోవడానికి ఇదో గొప్ప అవకాశమన్నారు.నాడు నేడు, జగనన్న గోరుముద్ద. జగనన్న విద్యా కానుక', ఉచిత ట్యాబ్ల పంపిణీ వంటి పథకాలతో విద్యారంగాన్ని కొత్త పుంతలు తొక్కి స్తోందని వారు ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ప్రభుత్వ పథకాలను సద్వి నియోగం చేసుకొని విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలు అధి రోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు వాకా చంద్రశేఖర్, తిరుపేలయ్య, సురేష్ కుమార్ యాసిన్ ఓబయ్య, కవిత, పరిమళజ్యోతి విద్యార్థుల తల్లి దండ్రులుపాల్గొన్నారు.

బాలస్వామిరెడ్డికి పరామర్శ

విశాలాంధ్ర-వేంపల్లె: జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామిరెడ్డిని బుధవారం పలువురు టీడీపీ నాయకులు పరామర్శిం చారు. ఇటీవల మోకాలుకు శాస్త్ర చికిత్స చేయించుకున్న బాలస్వామి రెడ్డి కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ నాయకులు. కడపకు వెళ్లి బాలస్వామిరెడ్డి పరామర్శిస్తూ ఆరోగ్య సమాచారం గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షబ్బీర్, వేంపల్లి టీడీపీ అధ్యక్షులు మునిరెడ్డి , పట్టణ అధ్యక్షులు రమేష్, చక్రయపేట మండల నాయకులు విజయభాస్కర్ రెడ్డి , పాపి రెడ్డి, మైనారిటీ నాయకులు మహబుషరిఫ్ బక్షు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం

విశాలాంధ్ర-గోపవరం : మూడున్నర సంవత్సరాల వైకాపా ప్రభుత్వం లో ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమవుతమవుతున్నారని, వాటిని పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని బద్వేల్ నియోజకవర్గ టీడీపీ యువనేత రితేష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. బుధవారం పిపి కుంట, చిన్న పిపికుంట పరిధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి వివిధ సమస్యల మీద పెద్ద ఎత్తున వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో వైకాపా నాయకులు ఇచ్చిన ఊకదంపుడు హామీలకు ప్రజలు నమ్మి ఒక్క అవకాశం ఇచ్చారని, కానీ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోపవరం జడ్పీ టీసీ కె.జయరామిరెడ్డి, రామమోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, కెవి సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, రవి, మల్లికార్జునరెడ్డి, సుధాకర్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, అబ్రహాం, అనిల్ పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - కమలాపురం : టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుల పుత్తా నరసిం హారెడ్డి ఆదేశాల నగరంలోని ఎస్సీ కాలనీలో తెలుగుదేశం నియోజక వర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మెరిన్ ప్రసాద్ ఆధ్వర్యంలో అంతకుముందే మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఓ.వేణుగోపాల్ రెడ్డి, వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, టిఎన్టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లేష్, రాయల్, బీసీ నాయకుడు నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఆర్అండ్‌బి రమణ, పెద్ద చెప్పలి మాజీ ఎంపిటిసి నరసింహులు, మైనార్టీ నాయకులు అనీఫ్ ఖాన్, ఎస్సీ సెల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పొట్టోళ్ల చంద్రశేఖర్, నియోజకవర్గ ఎస్సీ యువత నాయకుడు నామాల రఘు, టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంట్ కార్యదర్శి హుస్సేన్, ఐటీడీపి కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నరసింహా "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్ళి జగన్ ప్రభుత్వంలో కమలాపురం ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇవ్వమని, రాబోయే ఎన్నికలలో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నంరాజు గోపాలం రాజు, పాలెంపల్లె చిన్ని రెడ్డి, పెద్ద చెప్పలి టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

తిట్లపురాణంపై హితబోధ చేయడం శోచనీయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: తిట్లపురాణంపై కలెక్టర్లకు ముఖ్యమంత్రి హితబోధ చేయడం శోచనీయమని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు తులసిరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై వ్యతిరేక వార్తలు రాసినా, ఆ మేరకు రాజకీయనాయకులు ప్రకటనలు చేసినా మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరిమరి తిట్టాలని మంగళవారం సీఎం జగన్ కలెక్టర్లకు సూచించడం సిగ్గుచేటన్నారు. కానీ అనధికారికంగా మాత్రమే జగన్‌ను ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని తిడితే ఎంతో బాగుంటందన్నారు. ప్రస్తుతం జగన్ పాలనతో ప్రభుత్వ తీరుపై తీవ్ర వ్యతిరేకత చోటుచేసుకోవడంతో జగన్‌కు మతి భ్రమించిందన్నారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి చూస్తుంటే విశాఖలో త్వరలో బూతుల కళాశాల ఏర్పాటు చేస్తారేమోనని అనుమానంగా ఉందన్నారు. ఇక పింఛను విషయానికి వస్తే అవ్వా తాతలకు నాడు ముద్దులు పెట్టిన జగన్ ఇప్పుడు పిడిగుద్దులు గుద్దేందుకు కూడా వెనుకాడలేదన్నారు. జగన్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో నోటికి ముద్ద దూరమయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే చాలా మంది వృద్దులు మానసికక్షోభకు గురయ్యారన్నారు. కొన్ని ప్రాంతాలల్లో పండు టాకులు పింఛన్ రద్దు అవుతుందనే అభద్రతా భావంతో మరణిం చేందుకు కూడా సిద్ధమయ్యారంటే పరిస్థితి ఏపాటిదో అర్థమవుతోందన్నారు. ఈ పాపం ఊరికేపోదదని అవ్వాతాతల ఉసురు తప్పక తగులుకుంటుందని ఆయన జగన్‌కు శాపనార్థాలు వల్లించారు. కుటుంబంలో ఒకరికే పింఛన్ అను షరతు సమంజసంకాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టింపులు పంతాలకు పోయి పింఛన్‌లను రద్దుచేసే యోచనకు స్వస్తి పలకాలని కాంగ్రెస్‌పార్టీ సూచిస్తున్నట్లు తులసిరెడ్డి వ్యాఖ్యానించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం తాళ్లపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు యూటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఆంగ్ల ఉపాధ్యాయులు చెరుకూరు శ్రీనివాస్, అబ్దుల్‌ల ఆర్థిక సహకారంతో ఈ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోధ్యాయుడు దస్తగిరి, పాల్గొన్నారు.

ఆదివారం పని చేస్తున్న కార్మికులకు డబుల్ పేమెంట్ ఇవ్వాల్సిందే

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సెలవు దినాలైన ఆదివారం రోజు పని చేస్తున్న కార్మికులకు డబుల్ పేమెంట్ ఇవ్వాల్సిందేనని ఆల్ ఇండియా అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారు. ఆయన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడు తూ జిల్లా వ్యాప్తంగా దాదాపు వున్న అన్ని షాపింగ్ మాల్లలో పనిచేస్తున్న కార్మికులు ఎవరికీ కూడ ఆదివారం సెలువులు ఇవ్వడం లేదన్నారు. ఆదివారం సెలవు ఇవ్వని పక్షంలో కార్మిక చట్టంలో పొందు పరిచిన విదంగా సెలవు రోజు పని చేస్తున్న కార్మికులకు రోజువారీ జీతం ప్రకారం ఆ రోజు డబుల్ పేమెంట్ ఇవ్వాలి, కాని ఎక్కడా కూడా అలా ఇవ్వడం లేదన్నారు. సెలవు దినాలరోజు డబుల్ పేమెంట్ ఇవ్వకుండా పని చేయించుకుంటే బలవంతంగా వారితో పని చేయించుకోవడమేనని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల నిర్లక్షం వహిస్తే మీ ఆఫీసుల ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐయూడబ్లుఈసీ కమలాపురం అధ్యక్షుడు అశోక్, ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు చంద్ర, ఉదయ్‌లు పాల్గొన్నారు.

పింఛన్లు పోతాయని ఆందోళన వద్దు

డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అర్హులందరికి పింఛన్ ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని, పింఛన్ దారులు ఆందోలన చెందాల్సిన అవసరం లేదని డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి తెలిపారు. బుధవారం కార్పొరేసన్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం అంజాద్ బాష, నగర మేయర్ సురేష్ బాబుల ఆదేశాల మేరకు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో 10,000 పెన్షన్లు వస్తూ ఉంటే ఈ ప్రభుత్వంలో దాదాపు 27370 పెన్షన్లు వస్తున్నాయన్నారు. అప్పటికి ఇప్పటికి పోలిస్తే మూడు రెట్లు పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇది ప్రతిపక్షాలు గాని ఆందోళన అసత్య ఆరోపణలు చేసేవారిని ప్రజలు నమ్మవద్దన్నారు. కొంత మందికి మాత్రం పింఛన్ల విషయంలో నోటీసులు మాత్రం ఇవ్వడం జరిగిందని పింఛన్‌దారులు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. నోటీసు ఇచ్చిన వారు సరైన వివరణ పత్రాలు వాలంటీర్లుకు గాని సచివాలయంలో గాని సమర్పించడం సరిపోతుందన్నారు. జనవరి నుంచి కొత్త పింఛన్లు 1,120 మంజూరు అయ్యాయన్నారు. అర్హులకు పింఛన్లు తొలగించే ఉద్దేశ్యం వైసిపి ప్రభుత్వానికి లేదు.గత టిడిపి హయాంలో కేవలం టీడీపీ సానుభూతి పరులకు మాత్రమే పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలు ఆందోళనలు చేయడం తగదన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సూర్యనారాయణ, మనోజ్, నిరంజన్ రెడ్డి, గంగాధర రెడ్డిలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను విమర్శించే స్థాయి బీటెక్ రవికి లేదు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శించేస్థాయి ఎమ్మెల్సీ బీటెక్ రవికి లేదని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు రసూల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల అసెంబ్లీ స్థానం నుంచి తాను గెలుస్తానని బీటెక్ రవి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. స్వగ్రామం కసనూరులో సర్పంచుగా కూడా గెలవలని బీటెక్ రవి పులివెందుల అసెంబ్లీ స్థానం నుంచి విజయం సాధిస్తానడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనన్నారు. వైసీపీని ఢీకొట్టడం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌లకు తరకాదన్నారు. పులివెందుల నుంచి మాజీ ముఖ్యమంత్రి వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ పాలన చూసి దేశమంతటా నవరత్నాల వంటి పథకాలు అమలు చేయాలన్న డిమాండ్ వస్తుందన్నారు. మతి భ్రమించిన చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా వాగుడే వాగుడు అని వాగుతున్నారని ఎద్దేవా చేశారు. పులివెందుల నుంచి చంద్రబాబు పోటీ చేసి గెలవగలరా అని సవాల్ విసిరారు. ఇప్పటికైనా చంద్రబాబు వైసీపీ ప్రభు త్వంపై అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల్లో భాగంగా గడప గడపకు వైఎస్సార్ కార్యాక్రమం ద్వారా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరువేసేందుకే ప్రతి నియోజికవర్గంలో ఎమ్మెల్యే గ్రామాలలో పర్యటించాలని ఆదేశాలు ఇవ్వడంతో బుధవారం మండల పరిధిలోని మల్లెపల్లె పంచాయతీలో గడప గడపకు వైఎస్ఆర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం, వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కొన్ని పథకాలు అందని ప్రజలకు జనవరి నుండి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మల్లెపల్లె ఎస్సీ కాలనీలో నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, వెలుగు ఏపీఎం ప్రకాష్‌రావు, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ ప్రతాప్ రావు, ఉపాధి ఏపీఓ వసంతకుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో పాటు జోగయ్య, శంకర్‌రెడ్డి, నేలటూరు సుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్య అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక నైపుణ్య అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబడుస్తుందని ఏపీఎస్ఎస్‌డిసి సిజిఎం టెక్నికల్ రవి గుజ్జల తెలిపారు. ఆయన స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. కళాశాలలోని వసతులు తదితర వివరాలను ఆ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లతో ఆరా తీశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక నైపుణ్య అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువతకు భరోసా కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వృత్తి నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలిపారు. జిల్లాలో రెండవ దశలో భాగంగా శిక్షణతో పాటు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. టెన్త్ పాస్ అయ్యి 18- 28 ఏళ్ల లోపు యువతి యువకులకు శిక్షణకు అర్హులని పూర్తి వివరాల కు 88867 77023, 9912115622. గల నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చెన్నూరు : విశాలాంధ్ర దినపత్రిక 2023 సంవత్సర నూతన క్యాలెండ రును కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ పొందిన పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అని ప్రజలకు ఎంతో చేరువైన పత్రిక అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకురావడంలో ముందుంటుం దని పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తాయని సమాజంలో జరిగే మంచి చెడులను పత్రికల ద్వారానే అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎన్ భాస్కర్ రెడ్డి, ఆర్‌వివిఎస్ఆర్, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్‌రెడ్డి (చిన్న), ముదిరెడ్డి సుబ్బారెడ్డి, దిలీప్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సొంటం నారాయణ రెడ్డి, ఎంపిటిసి దుంపా నాగిరెడ్డి, కొండపేట సర్పంచ్ చంద్ర యాదవ్, కోఆప్షన్ నెంబర్ వారిష్, మైనార్టీ నియోజకవర్గ కన్వీనర్ అన్వర్ హుస్సేన్, చెన్నూరు సర్పంచ్ కళ్యాణ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు విశాలాం ధ్ర విలేఖరి వంకర సుబ్రమణ్యం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 2023 సంవత్సరానికి సంబంధించిన విశాలాంధ్ర క్యాలెండర్లను ఎమ్మెల్యే ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పై పోరాడుతూ ప్రజల పక్షాన నిలిచిన పత్రిక విశాలాంధ్ర అని కొనియాడారు. అన్నమయ్య జిల్లా వ్యవసా య సలహా మండలి చైర్మన్ పంజం సుకుమారెడ్డికి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, తాహశీల్దారు బి.రామ మోహన్, ఎండిఓ సిహెచ్ నాగార్జునరావు, జెడ్పిటిసి రత్నమ్మ, సర్పంచి శివయ్య, ఉప సర్పంచ్ శివసాయి, ఎంపిటిసి మల్లికార్జు న, పంచాయతీ సెక్రటరీ రామసుబ్బారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నౌషాద్, రమేష్ బాబు, నాగేంద్ర, నాగరాజ, రాజేంద్ర, రాజగోపా ల్, వినోద్ ఖన్నా,డివి రమణ, అరుణ విశాలాంధ్ర క్యాలెండర్లు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగన్ పాలనతో ప్రజలు విసిగి పోయారు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని 22 వడిజన్ రాజారెడ్డి స్ట్రీట్ నందు టీడీపీ వార్డ్ ఇన్చార్జ్ పుట్టుబోయన శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి అమీర్ బాబు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాష్ హరి, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి, రైతు నాయకుడు లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై రాజరెడ్డి వీధి యందు ఇంటింటికి తిరగుతుంటె ప్రజలు నానా తిప్పలు పడుతున్నారని వారందరికి అండగా టీడీపీ ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, జలతోటి జయకుమార్, జిలాని బాష, నక్కల శివరామ్, ఆమూరి బాలదాసు, మాసా కోందడరామ్, కొండా సుబ్బయ్య, జనార్దన్ రెడ్డి, వరదా కిరణ్, రామాంజనేయులు, మురికినాటి సునీతా, వరదా పార్వతి, సుధాకర్ యాదవ్, దస్తగిరి, ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మోసం చేస్తే కఠిన చర్యలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నకిలి, నాసిరకం విత్తనాలు ఇచ్చి రైతులను మోసం చేయవద్దు అని, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రూరల్ పరిధిలోని గోపవరంకు చెందిన రైతులు ఒక కంపెనీకు చెందిన పత్తి విత్తనాలు దాదాపు 62ఎకరాల్లో 23మంది రైతులు పత్తి పంట సాగుచేశారు. ఇందుకు సంబంధించి ఒక కంపెనీ పత్తి విత్తనాలను సరఫరా చేసే కాంట్రాక్ట్ కింది స్థాయి సిబ్బంది ద్వారా ఇచ్చి పంటను కూడ తమకే విక్రయించాలని అగ్రిమెంట్ కూడ వ్రాయించుకోవడం దారుణం అన్నారు. అయితే ఐదు నెలల్లో రావాల్సిన పంట చేతకి రాకపోయేసరికి నష్టపోయామని గ్రహించి రైతులు ఎమ్మెల్యే రాచమల్లు దృష్టికి తీసుకువచ్చారు. రైతులతో కలిసి ఎమ్మెల్యే రూరల్ పోలీస్‌స్టేషన్‌లో రైతులతో కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కంపెనీ ప్రతినిధులు వచ్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఇకమీదటా ఇలా జరగకుండా చూడాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : పీసీసీ, డీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రాజంపేట నియోజకవర్గం లోని ఒంటిమిట్టలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కూండ్ల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన చ సోమిశెట్టి మనోహర్ బాబు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి కాంగ్రెస్ పార్టీ ఎలా ఆవిభవించింది దేశంలో అనే విషయం మాట్లాడుతూ..1884 లో ఇండియన్ నేషనల్ యూనియన్ గా ఏర్పాటైనది తర్వాత దాదాబాయి నౌరోజి చేసిన సూచనలతో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ గా పేరు మార్పు జరిగినది. 1885 డిసెంబరు 28 న బొంబాయి లో సర్ గోకుల్ దాస్ తేజ్పాల్ కాలేజీలో తొలి సమావేశం జరిగింది. అప్పటికి కాంగ్రెస్ లక్ష్యాలు దేశాభివృద్ధికి కృషి చేయడం, కులమతాల ,దురభిమానాలు తొలగించడం, కార్యకర్తల మధ్య స్నేహం నిలకోల్పడం జాతీయ సమైక్యతను చేయడం జరిగినది.1905 లో బెంగాల్ విభజన తో కాంగ్రెస్కు పార్టీకి మలుపు తిరిగింది.1907 లో అతివాదులు మిగతావాదులుగా ఏర్పడడం జరిగినది గోపాలకృష్ణ గోకులే నేతృత్వంలో మితవాదులుగా బాలగంగాధర్ తిలక్ నేతృత్వంలో అతివాదులుగా అనుసరించి లో లాహెూర్ సభలు సంపూర్ణ స్వరాజ్య నినాదం పుట్టినది. తర్వాత వందేమాతరం ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమంతో కాంగ్రెస్ నాయకులు బ్రిటిష్ వారి గడగడలాడించారు.మహా ఉద్యమాన్ని నిర్మించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. 1938 కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించినది. దేశానికి స్వాతంత్రం వైపు నడిపించిన పార్టీ. నవ భారతాన్ని నిర్మించిన పార్టీ. మహామహులను అందించిన పార్టీ. ఆ సేతు హిమాచలానీ ఏలిన పార్టీ. 138 ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆరు దశాబ్దాలు ఉద్యమంలో ప్రయాణించిన పార్టీ ఏడు దశాబ్దాలు నవభారతంలో అడిగేసిన పార్టీ అని అన్నారు.తొలి ప్రధానిగా ఢిల్లీలో జాతీయ జెండా ఎగరేసిన నెహ్రూ ,పంచవర్ష ప్రణాళికలు, ఆనకట్టల నిర్మాణాలు చేపట్టిన నెహ్రూ అని అన్నారు. 1947 దేశ విభజన, కాశ్మీర్ యుద్ధం ,1962 చైనా యుద్ధం, 1965 పాకిస్తాన్ యుద్ధంలో సమర్థ నాయకుడిగా పేరు పొందిన లాల్ బహదూర్ శాస్త్రి కాంగ్రెస్ పార్టీ నాయకుడు అని అన్నారు. 1966 లో భారత దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ నీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయ కరుణ, రాజవరణాల రద్దు, గరీబి హటావో, 20 సూత్రాల కార్యక్రమం వంటి పథకాలను సమర్థవంతంగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. భారత చరిత్రలో అతిపిన్న వయసుకుడు ప్రధానిగా రాజీవ్ గాంధీ వచ్చారు.రాజీవ్ గాంధీ ఆశ్రిత పక్షపాతం, విపరీత పోకడలకు చరమగీతం పాడిన వారు రాజీవ్ గాంధీ అని అన్నారు. 1980 లోనే ఐటి విసురుత్ని గుర్తించి ఆదేశిక ఆదు చేసిన వారు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఇండియా ఈజ్ ఏ ఓల్డ్ కంట్రీ- బట్ ఏ యంగ్ నేషన్ ,ఐయామ్ యంగ్ అండ్ డ్రీమ్ అని రాజీవ్ గాంధీ అన్నారు. ఎందరో మహనీయులను అందించిన పార్టీ. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని స్వాతంత్రం వైపు నడిపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఎంతోమంది నాయకులను గాంధీ మహాత్ముడు, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్, లాల్ బహదూర్ శాస్త్రి, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్, రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ ఎందరో నాయకులను దేశ అభివృద్ధిలో పాటుపడే విధంగా చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.2024లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వచ్చిన కార్యకర్తలు ప్రజానీకానికి బిస్కెట్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పిసిసి ప్రతినిధి శ్రీనాథ్ , నందలూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ , ఒంటిమిట్ట కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ సురేంద్ర ,ఉపాధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, ట్రెజరర్ మూర్తి ,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



మీ సేవలు స్ఫూర్తిదాయకం :ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : నగరానికి చెందిన యశోదమ్మ అనే మహిళ ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బందిని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందచేశారు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న వెంటనే వేగంగా స్పందించి రంగంలోకి దిగి పట్టాలపై ఉన్న బాధిత మహిళను కాపాడి ప్రజల్లో పోలీస్‌శాఖపై ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచా రన్నారు. ముందుందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కడప కమాండ్ అండ్ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో వై.ఓబులేసు (పి.సి 2542) బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్, సి.ఎస్ ముజీబుర్ రెహమాన్, (పి.సి 2522), డయల్ 100 హెూమ్ గార్డు బి.సంతోష్ దీపక్ ఉన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ క్రీడాకారుల ప్రతిభ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ఒంగోలులో ఈ నెల 24, 25 తేదీలలో నిర్వహించిన 25వ నేషనల్ టైక్వాండో ఛాంపియ న్షిప్‌లో కడప జిల్లాలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ క్రీడాకారులు చక్కటి ప్రతిభను ఘనపరిచి పథకాలు సాధించారు. బుధవారం క్రీడాకారులను ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎం.వివేకానంద రెడ్డి అభినందించారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్లో బంగారు పతకం సాధించిన లోకేశ్వర్ రెడ్డి, కాంస్య పతకం సాధించిన శ్రీనివాసులు వీళ్లకు శిక్షణ అందించిన టైక్వాండో శిక్షకులు కే వెంకటేష్ మాస్టర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటి జై చంద్ర, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పెట్లలో ఇదేం కర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర-వల్లూరు : రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. టిడిపి పార్టీ పిలుపు మేరకు వెలిగండ్ల మండలంలోని తప్పెట్ల గ్రామంలో నియోజకవర్గ పుత్తా నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు ప్రజలతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కడ లేని విధంగా పెరిగాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టి రాఘవరెడ్డి, చిట్టిబాబు, పుల్లారెడ్డి, సదాశివారెడ్డి, సుబ్బారెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, శివారెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

భరోసా అభినందనీయం

విశాలాంధ్ర-వేంపల్లె: మానవత సంస్థకు ఓ కుటుంబ అందించిన భరోసా అభినందనీయమని సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కరిగా మనం చేసే సాయం కన్నా సమిష్టిగా వంద రెట్లు అధికంగా మేలు చేకూర్చవచ్చన్నారు. అనేందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణను సమాజానికి తెలియ పరిచామని. ముందుందు ఇదే స్ఫూర్తితో అందరం సమాజ శ్రేయస్సులో భాగస్వామ్యులం కాగలమని వారు కోరారు. అడిగిన వెంటనే మానవత దృక్పథంతో బాధితులకు అవసరం వున్నప్పుడు అంబులెన్స్ సేవలు వినియోగించుకొనుటకు విశాల హృదయంతో అంగీకరించిన డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, వెనువెంటనే వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ రంగయ్యలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : బద్వేల్ మండలం వీరపల్లి ఆర్.సి.ఎం. చర్చి విచారణ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు 135 మందికి పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్. గీత,థామస్ రెడ్డి చిత్తా దంపతులు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. వీటిని వారి ప్రతినిధులు ఎల్.ప్రసాదరెడ్డి, జి.శ్రీకాంత్ రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులకు ఈ దుప్పట్లు ఎంతో ఉపయోగపడ తాయని వీటిని తీసుకున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగపర చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు రెవరెండ్ ఫాదర్. ఆశీర్వాదం గ్రామాల నుండి వచ్చిన వృద్ధులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రజల పక్షాన నిరంతరం ప్రజల కోసం నిత్యం ప్రజల్లో ఉంటున్న విశాలాంధ్ర దినపత్రిక బడుగు, బలహీనవర్గాలకు ఆశాజ్యోతి ప్రతి నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న విశాలాంధ్ర దినపత్రిక 1952వ సంవత్సరం నుండి నేటికి ప్రజాదారణ పొందిందని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. అప్పటి నుండి పత్రిక రంగం అభివృద్ధి చెందుతు ప్రజల పక్షానే నిరంతరంగా వార్తలు ప్రచురిస్తున్నారన్నారు. పత్రిక ఇంకా అభివృద్ధి చెందాలని ఆశీస్తున్నామన్నారు. రిపోర్టర్లు కూడ ప్రజా సమస్యలపైన గ్రామాలలో తిరుగుతూ వార్తలు సేకరించడం అభినందనీయం అన్నారు. జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక పూర్వం నుండి పత్రిక నడుపుతూ అన్ని మండలాలలో దినపత్రిక ప్రజల్లోకి రావడం అభినందనీయం అన్నారు. కమ్యూనిస్టు భావాలతోనే పత్రిక ప్రజల్లోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డిపల్లె సహకారబ్యాంక్ చైర్మెన్ సుబ్బారెడ్డి, సర్పంచ్ రామయ్య, విశాలాంధ్ర రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ దారులపై ప్రతాపమేలా..!

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-కడప రూరల్ : సామాజిక పింఛన్‌లో కోత పెట్టడంపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఆరు రకాల నిబంధనల పేరుతో సామాజిక పెన్షన్ లబ్ధిదారుల సంఖ్యను రోజు రోజుకు కుదించడంపై ఆయన ముఖ్యమంత్రికి రాసిన లేఖలో అభ్యంతరం వ్యక్తం చేశారు. పెన్షన్ సొమ్మును పెంచుతూ ఆర్భాటంగా ప్రకటన చేసి లక్షలాది మందిపై అనర్హత వేటు వేయడం మంచి పద్ధతి కాదని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెంచింది గోరంత తుంచినది కోండంత అన్నట్లు ఉంది మీ వ్యవహారం అంటూ మండిపడ్డారు. బతుకుదేరువు కోసం టాటా ఏస్ ట్యాక్సీలు నడుపుకునే వారు సామజిక పింఛన్‌లను తొలగించడంపై వారు శ్రీమంతులుగా మీ ప్రభుత్వం భావిస్తోందా అంటూ మండిపడ్డారు. అనేక రకాల కారణాలతో పెన్షన్‌లను ఆపు చేయడం వల్ల వృద్ధులు వికలాంగులు, ఒంటరి స్త్రీలు జీవనం కడు దుర్భరంగా ఉందని ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కార్యలయాలకు రంగులు వేయడానికి అనవసర ఖర్చుపెడుతూ ఇలా సామాజిక పింఛన్ దారులను బాధపెట్టడం కరెక్ట్ కాదని మండిపడ్డారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రతి నెలా యాభై వేల వరకూ సామాజిక పెన్షన్ల లబ్ధిదారులు తగ్గిపోతున్నారు. జూన్ నెలలో గరిష్టం 61 లక్షల 46వేల మందికి పెన్షన్ పంపిణీ చేశారు. జూలై నెలలో ఈ సంఖ్య 60 లక్షల95 వేల మందికి తగ్గిపోయింది. ఆ తర్వాత నెల అంటే ఆగస్టులో 60 లక్షల 50వేల మందికే పంపిణీ చేశారు. ఈ నెల పెన్షన్లకు అర్హుల సంఖ్య 59 లక్షల 18వేలుగా మాత్రమే గుర్తించారు. అంటే నెలకు యాభై వేల మందిని చొప్పున అనర్హుల్ని చేస్తూ వస్తున్నారు. ఒక ఇంట్లో ఒకరికే పెన్షన్ తరహాలో పలు నిబంధనలు తీసుకు రావడంతో ఇప్పటి వరకూ పెన్షన్ తీసుకున్న వారందరూ అనర్హులవుతున్నారు. దీంతో అనేక మంది వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మీరు స్వయంగా జోక్యం చేసుకోని ప్రభుత్వ నిర్ణయాలను ఉపసంహరణ చేసుకోని సామాజిక పింఛన్ దారులను కాపాడాలంటూ ఆయన లేఖలో విన్నవించారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఎస్‌కేఎస్‌సీ డిగ్రీ కళాశాలలో స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మె ల్యే నంద్యాల వరదాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్యలు ముఖ్య అతిధులుగా హాజర య్యారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి లోని బ్లడ్ బ్యాంక్ నందు రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని ఆపరేషన్ల సమయంలో రోగులకు ఇబ్బందులు పడుతున్నారని వైద్యాధికా రులు స్టార్ ఫౌండేషన్‌కు ప్రెసిడెంట్ సిరాజుద్దిన్ తెలిపారు. తాము స్పందించి ఎస్‌కేఎస్సీ డిగ్రీ కళా శాల సిబ్బందిని అడుగగా వారు స్పందించి బుధవారం కళాశాల ఆవరణంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. 98మంది విధ్యార్థులు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర య్య, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం:కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి, పార్టీ జెండా ఆవిష్కరించారు. వందేమాతరం గేయాన్ని జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ 1885లో స్థాపితమైన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ పూజ్య బాపూజీ నేతృత్వంలో సహాయ నిరాకరణ ఉద్యమం, సంపూర్ణ స్వరాజ్యం కోసం పోరాటం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి అనేక ఉద్యమాలతో భారత స్వాతంత్రం కోసం పోరాడింది అన్నారు. దీని ఫలితంగానే 1947లో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందన్నారు. స్వాతంత్ర అనంతరం పండిట్ నెహ్రూ తొలి ప్రధానిగా, శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్ లాంటి పెద్దలు ప్రధానులుగా భారత జాతీయ కాంగ్రెస్ భారతదేశానికి దశాదిశాచూపిందన్నారు. 2024లో రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని అయితే బాగుంటుందని దేశ ప్రజలంతా కోరుకుంటున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకటరమణారెడ్డి, చీకటి చార్లెస్, అలీఖాన్, శాంతయ్య, శ్రీనివాసులు, మల్లెం విజయభాస్కర్, బొజ్జ తిరుమలేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, బీసీ జిల్లా అధ్యక్షుడు కులయప్ప, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసులు, మధురెడ్డి, అశోక్, ఆనంద్, వేణుగోపాల్, సూర్యుడు, ప్రసాద్, హరి, జిలాన్, సత్యం పాల్గొన్నారు.

ట్యాబ్‌లతో విద్యార్థులకు ప్రయోజనం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పంపిణీ చేస్తున్న ట్యాబ్‌ల ద్వారా 8వ తరగతి విద్యా ర్థినీ విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని 20వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ ఆలీ అభిప్రాయపడ్డారు. స్థానిక రాణీవనం ప్రాంతంలోని స్టేషన్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులను సమకూర్చడం హర్షనీయమన్నారు. ట్యాబ్‌ల ద్వారా భవిష్యత్‌లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత హుసేన్ బాషతో పాటు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రవీంద్రనాథ్‌రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-వేముల: వచ్చే ఏడాది నిర్వహించే శాసన మండలి ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గ పట్టభద్రుల శాసన మండలి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సోదరుడు రమాకాంత్‌రెడ్డి అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమం నేపథ్యంలో ఆయన బుధవారం వేముల పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయ కేంద్రాలలో వైసీపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును రవీంద్రనాథ్‌రెడ్డికే వేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఆయన వెంట వైసీపీ మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె బయపురెడ్డి, వైఎస్సార్ టీఎఫ్ నాయకుడు సికె వెంకటనాథరెడ్డి, ప్రభాకర్, సుభాష్,పిఆర్‌టియు నాయకుడు కృష్ణయ్య, తదితరులుపాల్గొన్నారు.

కాంపిటీషన్లో విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర- జమ్మలమడుగు : నేషనల్ కన్స్యూమర్స్ డే పురస్కరించుకొని జిల్లా స్థాయిలో నిర్వహించినటువంటి ఎలక్ట్రిషన్ కాంపిటీషన్లో జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి థర్డ్ బిఎ కె.శివ నాగరాజు ఎలక్ట్రిషన్ కాంపిటీషన్లో ద్వితీయ బహుమతిని పొందారు. ఈ బహుమతిని సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి చంద్రశేఖర్, ఎకనామిక్స్ అధ్యాపకులు సుదీర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు అభినందనలు తెలియజేయడం తెలిపారు.

ఎమ్మెల్యేచే క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.షాహీద్, పురపాలిక 1వ వార్డు పార్టీ ఇన్‌చార్జి మోపూరి ప్రశాంత్ నేతృత్వంలో ప్రచురించిన 2023 సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాలెండర్‌ను ఆసక్తిగా తిలకించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోతో కూడిన క్యాలెండర్ చూడముచ్చటగా ఉందని ఎమ్మెల్యే కితాబిచ్చారు. ప్రచురణలో వైవిధ్యం కనిపిస్తోందన్నారు. ఒకే పేజీలో 12మాసాల వివరాలను అందించడం గొప్ప విషయమన్నారు. కాగా ఈ క్యాలెండర్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత సీఎం జగన్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి ఫోటోలను ప్రముఖంగా ప్రచురించారు. అలాగే ఇందులో ప్రభుత్వ నవరత్నాల లోగోను కూడా చేర్చారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దన్నవాడ మహేశ్వర్‌రెడ్డితో పాటు రఘురాముడు, షాహీద్, ప్రశాంత్, అబ్దుల్, కర్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలల్లో మోదీ చిత్రపటం ఏర్పాటు చేయాలి: బీజేపీ

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రతి రేషన్ దుకాణంలో ప్రధాని మోదీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు బుధవారం డిప్యూటీ తహశీల్దార్ శివలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అనంత రం వారు మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుని 2023 డిసెంబర్ వరకు ఉచితరేషన్ అమలు చేయాలని భావించిందన్నారు . దీంతో ఒక్కో వ్యక్తికి ఉచితంగా 5 కిలోల బియ్యం,/ గోధుమలు పంపిణీ చేయనున్నారన్నారు. దీంతో 81.35 కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. 2020లో కోవిడ్ ఫస్ట్ వేవ్ సమయంలో కేంద్రం ఈ ఉచిత రేషన్ పంపిణీ ప్రారంభించి .ఇటీవల ఏడాది డిసెంబర్ వరకు పొడిగించగా, తాజాగా మరో ఏడాది 2023 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పథకాన్ని పొడిగించటం జరిగిందని పేర్కొన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యం ఏవిధంగా అయితే ఇళ్ల వద్దకు వచ్చి ఇస్తున్నారో అదేవిధంగ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యాన్ని కూడా ఇళ్ళవద్దకే వచ్చి పేదలకు ఇవ్వాలని అన్నారు. రేషన్ దుకాణాల్లో తూకం తక్కువ ఇస్తున్నారని తెలిసింది కావున తమరు స్పందించి సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని తహసీల్దార్ గారిని కలసి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ రామచంద్రారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుస్మా ,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్, ,జిల్లా కార్యదర్శి మునగల చంద్ర ,పద్మ రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులు, పెన్షన్లు తొలగించడం దారుణం : భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట్రారెడ్డికి జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు అందాల్సిన రేషన్ కార్డులు, పెన్షన్లు వివిధ కారణాలు చెప్పి తొలగించడం దారుణం అన్నారు. 1000 చదరపు అడుగులలో ఇల్లు ఉండకూడదు, 300యూనిట్ల విద్యుత్ కాల్చినారు అని నిబంధనలు పెట్టడం దారుణం అన్నారు. తొలగించిన రేషన్ కార్డులు, పెన్షన్లు పునరుద్ధరించాలని ఆయన కోరారు. అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు ఉన్న వాటిని తొలగించడం దారుణం అన్నారు. అధికారంలోకి రావడానికి 3000 రూపాయలు పింఛన్ ఇస్తామని చెప్పి అధికారం లోకి వచ్చి నాక విడుదలవారీగా పెన్షన్ పెంచుతూ ఉన్న పెన్షన్లను తొలగించి కొత్తవి ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డీసీహెచ్ఎస్

విశాలాంధ్ర-కమలాపురం : కోవిడ్ పేషంట్ కోసం మాక్ డ్రిల్‌లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని డీసీహెచ్ఎస్ హిమదేవి పరిశీలించారు. డాక్టర్లు సమయ పాలన తప్పనిసరి పాటించాలన్నారు. అవుట్, ఇన్ పేషంట్‌ల వివరాలతో పాటు పలు రికార్డ్‌లను పరిశీలించారు. ఈ సందర్భము డీసీహెచ్ఎస్ హిమాదేవి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఎమర్జెన్సీ వచ్చినా కూడా ఇక్కడే ఐసోలేషన్ వార్డ్‌లో ట్రీట్ మెంట్ చికిత్స అందించాలన్నారు. కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి కొత్తగా మరో 4 నలుగురు వైద్యులను నియమించినప్పటికి వారెవరు ఇంతవరకు బాధ్యతలు తీసుకోలేదన్నారు. పోస్టింగ్ వేసిన వారిలో గైనకాలజిస్ట్, జెనరల్ మెడిసిన్, పిజీసియన్, అనస్థీషియా వైద్యులు ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చెన్నూరు : ఇంటర్నేషనల్, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం చెన్నూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న) దిలీప్ రెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సొంటం నారాయణరెడ్డి, కొండపేట సర్పంచ్ చంద్రయాదవ్, మైనారిటీ నియోజకవర్గ కన్వీనర్ అన్వర్, కోఆప్షన్ మెంబర్ వారిష్, యువ నాయకుల ప్రదీప్ రెడ్డి, హస్రత్, ఈవోపీఆర్డీ సురేష్ బాబు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ప్రభుత్వ, పాఠశాలల్లో చదువు కుంటున్న వారికి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని అందుకోసమే ప్రతి విద్యార్థికి ట్యాబులు అందించి టెక్నాలజీతో విద్యను అందించడం సులభతరం అవుతుందని ఆంధ్ర ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎస్టి హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వ అందించిన ట్యాబులను అందజేసేందుకు ముఖ్య అతిధులుగా ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సబ్జెక్టుతో కూడిన విద్యను అందించేందుకే ట్యాబ్‌ల పంపిణీని సీఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉత్తమ విద్యను అందించేందుకే నాడు నేడు పేరుతో పాఠశాలలో విప్లవాత్మకంగా మార్పులు తీసుకొచ్చారన్నారు. 20 మంది విద్యార్థులకు ట్యాబులను అందజేశారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగపర చుకొని మంచి స్థాయికి రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం యువ నాయకుడు చిత్తా గిరిప్రణీత్ రెడ్డి, వార్డెన్లు శ్రీనివాసులు, బాలుడు, మునెయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణంలోని రాచపూడి నాగభూషణం కళాశాలలో బుధవారం రామకృష్ణ సేవా సమితి బద్వేలు, చిన్మయ మిషన్ కడప పూజ్యశ్రీ తురీయానంద సరస్వతీ మహారాజ్ వారి ఆధ్వర్యంలో "స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల" సందర్భంగా శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ పీ.జి కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు జరిగాయి. రాచపూడి నాగభూషణం ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఈ వ్యక్తిత్వ వికాస తరగతులలో తురీయానంద స్వామి సరస్వతీ మహారాజు వారు విద్యార్థులకు వ్యక్తిత్వం విద్య ఆవశ్యకత పై చక్కని ఉపమానాలతో కూడిన సందేశం ఇచ్చారు. రామకృష్ణ సేవా సమితి కార్యనిర్వాహకులు అమరేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులలో నైతిక విలువలు, సృజనాత్మకతను పెంపొందించే ఆశయంతో ఏర్పడినదే రామకృష్ణ సేవా సమితి అన్నారు. కళాశాల పరిపాలనాధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు చక్కటి నైతిక విలువలు పెంపొందించే సదుద్దేశమే ఈ ప్రయత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో పూజ్యశ్రీ తురీయానంద సరస్వతీ మహారాజ్, కళాశాల పరిపాల నాధికారి మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ, రామకృష్ణ సేవా సమితి కార్యనిర్వాహకులు అమరేంద్ర నాథ్ రెడ్డి, సభ్యులు శుక్లాజీ విద్యార్థులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సుధ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : స్థానిక బ్రయాన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాప కులు చిత్తా థామస్ రెడ్డి, గీత ఏరువా సహకారంతో 150 మంది ఆటో కార్మికులు, ఫోటోగ్రాఫర్స్ కు బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ సుధమ్మ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న చిత్తా కుటుంబాన్ని మనందరం జ్ఞాపకం పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రంగసముద్రం సర్పంచి చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మదర్ థెరెసా ఫౌండేషన్ మరియు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సేవా సంస్థల ద్వారా అందుతున్న సేవలు ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మా సేవా కార్యక్రమాల్లో నిరంతరం జరిగేటటువంటి సేవా కార్యక్రమాలు వృద్ధాశ్రమం, అనాథాశ్రమం, రంగసముద్రం సచివాలయం వన్ వద్ద ఐదు రూపాయల భోజనం, నామమాత్ర ఫీజుతో హాస్పిటల్ లో వైద్య సేవలు ముఖ్యమైనవని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, బద్వేల్ యూత్ లీడర్ చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలకొలను రామసుబ్బారెడ్డి, సర్పంచులు రమణారెడ్డి, సురేంద్ర, రవిచంద్రారెడ్డి, గాజులపల్లె జనార్దన్ రెడ్డి, బాలిరెడ్డి, హరిచంద్ర రెడ్డి, మాల్యాద్రి, ఎంపీటీసీ ఓబుళపతి, ఎంపీటీవో నూర్జహాన్, ఎస్సై హరిప్రసాద్ పాల్గొన్నారు.

బస్‌షెల్టర్‌కు 5సెంట్ల స్థలం చూపించలేరా?

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దైవదర్శనం కోసం వచ్చే ప్రయాణికుల సౌకర్యం కోసం బస్‌షెల్టర్ నిర్మాణానికి ఐదు సెంట్ల స్థలం చూపించేందుకు రెండు సంవత్సరాలుగా ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బస్‌షెల్టర్‌కు స్థలం చూపించాలని ఎన్నో సార్లు రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందచేసిన ఎలాంటి లాభం లేదన్నారు. రోడ్ల విస్తరణ అభివృద్ధిలో భాగంగా ఉన్న బస్‌షెల్టర్‌ను కూల్చివేసి రెండు సంవత్సరాలు పూర్తి అయిన కూడ తాత్కాలిక బస్‌షెల్టర్ నిర్మాణానికి అధికార పార్టీ నాయకులు ఎందుకు ముందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందివ్వాలన్నదే జగనన్న ఆశయం: శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : గడప గడపకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందివ్వాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ఆశయమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాంత్ రెడ్డి మండలంలోని లక్కిరెడ్డిపల్లె 1, 2 సచివాలయాల పరిధిలో నాల్గవ రోజు ఉదయం 6.30 గంటలకే ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంబాబత్తిన రెడ్డెయ్యలతో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. జి. జి.రాచపల్లె,ప్రభుత్వ ఆసుపత్రి, ఓల్డ్ కోర్ట్ స్ట్రీట్, రామాపురం మెయిన్ రోడ్, ప్రభుత్వ ఆసుపత్రి, ఓల్డ్ పోస్ట్ ఆఫీసు స్ట్రీట్, రామాలయం స్ట్రీట్, ఓల్డ్ మసీదు స్ట్రీట్, లాలా స్ట్రీట్, హనుమాన్ స్ట్రీట్, కొత్తకొట్టాల వీధులలో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి పర్యటన చేపట్టారు. అవ్వా పెన్షన్ తీసుకుంటున్నావు కదా.. అక్కా అమ్మఒడి అందింది కదా, వైఎస్ఆర్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ పథకాలు వచ్చాయా అన్నా, రైతు భరోసా, పంటల బీమా పడిందా పంటలు ఎలా ఉన్నాయి అంటూ ఆప్యాయంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు. ప్రతి ఇంటిలోనూ ఏదో ఒక ప్రభుత్వ పథకం అందుతోందంటూ ప్రజలు సంతోషంగా చెప్పారు. అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరుకు చర్యలు తీసుకుంటామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలును వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పెన్షన్లపై ఎటువంటి అనుమానాలు పెట్టుకో వాల్సిన అవసరం లేదన్నారు. ఇచ్చిన నోటీసులు కేవలం విచారణ కోసమేనన్నారు. జనవరి నుంచి పెంచిన పెన్షన్ రూ.2750 అందనుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగప్రసన్న లక్ష్మి, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్,ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ విజయభాస్కర్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, శంకర్‌నాయుడు,

సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచులు, వైసీపీ బీసీ యువ నాయకులు లల్లు యాదవ్, రవి ఆచారి, మైనార్టీ నాయకులు చాన్ భాష, నన్నేసాబ్ సాహెబ్, జాకీర్, బాబ్జాన్, ఖాజా, సయ్యద్ యిర్షద్, హర్షద్, అన్వర్, ఇస్మాయిల్, వార్డు మెంబర్ వరుణ్ కుమార్, నాయకులు బసయ్య, మల్లికార్జున్, లక్ష్మీరెడ్డి, రవి, హౌసింగ్ ఏఈ జనార్దన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్, ట్రాన్స్‌కో ఏఈ కృష్ణయ్య, ఏపీవో పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల పక్షాన విశాలాంధ్ర పత్రిక: ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

ఆకర్షణీయంగా 'విశాలాంధ్ర' క్యాలెండర్

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : విశాలాంధ్ర 2023 నూతన క్యాలెండర్ ఆకర్షణీయంగా చూడముచ్చటగా ఉందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం 2023 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్రణలో నూతన వరవడి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గత కొన్నేళగా విశాలాంధ్ర యాజమాన్యం ప్రతి సంవత్సరం క్యాలెండర్ ముద్రణలో సాంకేతికతను జోడించి కంటికి వింపుగా కనిపించేలా ప్రచురించి పాఠకులకు అందజేయడం అభినందనీయమన్నారు. వార్తల విషయంలో కూడా విశాలాంధ్ర దినపత్రిక అభ్యుదయ భావజాలాన్ని వీడకుండా ప్రజల పక్షాన పనిచేస్తూ అన్ని వర్గాల పాఠకులను ఆకట్టుకోవడంలో విశాలాంధ్ర దినపత్రిక విజయం సాధించిందని ఆయన కితాబిచ్చారు. భవిష్యత్తులో కూడా విశాలాంధ్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, గంగమ్మ టెంపుల్ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, అనంతపురం సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నా ఇంటి పట్టాను నిరుపేదలకు ఇవ్వండి

నివాస స్థల పట్టాను వెనక్కిచ్చిన సీపీఐ కార్యదర్శి భాస్కర్

విశాలాంధ్ర-గాలివీడు : గృహ నిర్మాణం నిమిత్తం జగనన్న కాలనీలో తనకిచ్చిన ఇంటి పట్టాను నిరుపేదలకు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ తాసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ దైవాదీనంను కలసి అరవీటివాండ్లపల్లి వద్ద గల ప్లాటు నంబర్ 59 జగనన్న ఇంటి పట్టాను వెనక్కి అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో చాలామంది బడాబాబులు,అనర్హులు ఇంటి పట్టాలు పొందుతున్నారని ఆరోపించారు.నిజమైన అర్హులు,నిరుపేదలు కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈక్రమంలోనే నిజమైన అర్హుల్లో కనీసం ఒక్క నిరుపేదకైనా తన పట్టాతో లబ్ధి చేకూరుతుందనే సదుద్దేశంతోనే తన నివాసస్థల పట్టాను రెవెన్యూ అధికారులకు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు.

అధికార పార్టీకో న్యాయం ప్రతిపక్షానికో న్యాయమా

- టిడిపి సీనియర్ నాయకుడు ఎస్ ఏ మస్తాన్ సూటిప్రశ్న

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టిడిపి సీనియర్ నాయకుడు ఎస్ ఏ మస్తాన్ అధికారులను ప్రశ్నించారు.పట్టణంలో తెలుగుదేశం పార్టీ బ్యానర్లను తొలగింపునకు నిరసనగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం కమిషనర్ ప్రమీలను కలిసి బ్యానర్లను ఎందుకు తొలగించారని వివరణ అడిగారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార వైకాపా పార్టీ చెందిన బ్యానర్లను అలాగే ఉంచి ప్రతిపక్ష పార్టీలకు చెందిన బ్యానర్లను తొలగించడం సమంజసం కాదన్నారు. రెండు రోజుల్లోగా తెలుగుదేశం పార్టీ బ్యానర్లను తొలగించినట్లే,పట్టణంలోని అన్ని బ్యానర్లను తొలగించాలని లేనియెడల మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఎస్ ఏ మస్తాన్ హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రమణ పెంచుపాడుస్వామి, పఠాన్ ఖాన్ రవి, బాబ్ జాన్ దేవా రమేష్ ఆదినారాయణ,శ్రీరాములు పాల్గొన్నారు.

యూరియా కొరతపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర- గుర్రంకొండ: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సీతమ్మ అధ్యక్షతన బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు అజెండాలోని పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా పత్రికలలో యూరియా పై వస్తున్న కథనాలపై వ్యవసాయం శాఖ అధికారులకు నిలదీశారు. అన్నదాతకు ముఖ్యంగా యూరియా పై నిత్యం ఆధారపడి ఉంటారని దీనికి మండల అధికారులు సరైన సమయాలలో యూరియా అన్నదాతకు కల్పించకపోవడంలో జపం ఎలా జరిగిందని సమాధానం తెలుపాలని ప్రజాప్రతినిధులు కోరారు. విద్యార్థులకు కేవలం ఒక స్టూడెంట్స్ స్పెషల్ బస్సు నడుపుతున్నారని మిగిలిన గాలివీడు కానీ రాయచోటి బస్సులు కానీ విద్యార్థులను ఎక్కించుకొనడం లేదని దీంతో ముదివేడు సమీపంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు మదనపల్లికి వెళ్లే విద్యార్థిని విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆర్టీసీ మేనేజర్ కి సభ్యులు రాతపూర్వకంగా రాసి ఇవ్వడం గమనార్హం .దీనికి సంబంధించిన ఆర్టీసీ అధికారులు బదిలీస్తూ మేనేజర్‌తో సంప్రదించి వీలైనంత త్వరగా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూస్తామన్నారు.ఈ సమావేశానికి చాలామంది ప్రజాప్రతినిధులు, అధికారులు గైడ్ హాజరవడం ప్రజా సమస్యలు వీరికి పట్టవాని అనే మండల వాసులు గుసగుసలాడుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పుల తహసిల్దార్ ఖాజాబీ ఆర్‌బికే చైర్మన్ జయచంద్రరెడ్డి సింగల్ విండో చైర్మన్ శివారెడ్డి మండల ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు

డ్రోన్ కెమెరాతో భూ సర్వే



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని అనంతరాజుపేట, రాఘవరాజపురం ప్రాంతాలలో బుధవారం డ్రోన్ కెమెరాతో భూ సర్వే ప్రారంభించామని తాసిల్దారు బి.రామమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరాతో భూ సర్వే వలన భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి అంశంలో సాధించాల్సిన ప్రగతిపై క్షేత్రస్థాయిలో సర్వే జరుగుతుందన్నారు.ఈ సర్వే ద్వారా రెవెన్యూ వ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రక్షాళన అవుతుందన్నారు. రికార్డులు డేటా అంతా స్వచ్ఛకరణ జరుగుతుందన్నారు. దశలవారీగా అన్ని ప్రాంతాలలో డ్రోన్ కెమెరా ద్వారా భూ సర్వే జరుగుతుందన్నారు. ఆర్ఐ మానస, మండల సర్వేయర్ సుదర్శన్, డ్రోన్ కెమెరా ఆపరేటర్లు సర్వేలో పాల్గొన్నారు.

కేజీబీవీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన డిఈవో

విశాలాంధ్ర-రామాపురం : మండల పరిధిలోని ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలను బుధవారం అన్నమయ్య జిల్లా డీఈవో రాఘవరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను విద్యార్థుల హాజరు పట్టిలను పరిశీలించారు. అనంతరం 8వ తరగతి బాలికలకు సంబంధించిన ప్రభుత్వం ఇచ్చిన ట్యాబులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో జరగనున్న పదో తరగతి. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారంగా పౌష్టికాహారం విద్యార్థులకు అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని పుష్పలత, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలులో వాలంటీర్లదే కీలకం:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అమలుపరిచే బాధ్యత బూత్ కమిటీ కన్వీనర్లు, వాలంటీర్లు దేనని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ కన్వీనర్లు వాలంటీర్లకు పార్టీ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని దాదాపు అమలు చేస్తూ వస్తున్నారన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ మండల అధ్యక్షులు పార్టీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి జెడ్పిటిసివెంకటరమణ, వైసీపీ నాయకుడు సూరం వెంకట సుబ్బారెడ్డి. రాయచోటి నియోజకవర్గం బూత్ కమిటీ కన్వీనర్ల అబ్జర్వర్ కరీముల్లా, వైస్ ఎంపీపీ రవి శంకర్‌రెడ్డి. బాబు. సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, బూత్‌కమిటీ కన్వీనర్లు, గ్రామవార్డు, వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యలో విప్లవాత్మక మార్పులకు జగనన్న ప్రభుత్వం శ్రీకారం

ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

విశాలాంధ్ర-చిట్వేలి : విద్యార్థులందరికీ బైజూస్ యాప్ ద్వారా పాఠాలతో బంగారు భవిష్యత్తు కు శ్రీకారం చుట్టిందనీ కోడూరు నియోజక వర్గ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. చిట్వేలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుల కోసం సంస్కరణలు సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారన్నారనీ విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం బైజూస్ పాఠాలతో కూడిన ట్యాబ్‌లను 8 వతరగతి విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. మండలంలోని నాగవరం కే కందులవారి పల్లి వెంకటరాజు పల్లి చిట్వెల్ పాఠశాల కు మొత్తం 407 టాబ్ లను పంపిణీ చేయడం జరిగింది. కేవలం ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వెలికి 307 టాబ్‌లను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో వర్చువల్ రియాలిటీ ల్యాబ్‌ను ప్రారంభించారు. అలాగే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మూడు చక్రాల సైకిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎల్వి మోహన్‌రెడ్డి, ఎంపీపీ చంద్ర, తాసిల్దార్ మురళి కృష్ణ, ఎంపీడీవో మోహన్‌రావు, ఎంఇఓ మహేశ్వరరావు, మలిశెట్టి వెంకట రమణ, మధుసూదన్ రాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం:కలెక్టర్

విశాలాంధ్ర-మదనపల్లె: పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో గృహాలను మంజూరు చేసిందని జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులు ముమ్మరంగా జరగాలని అధికారులను జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్ ఆదేశించారు.బుధవారం మదనపల్లె సబ్ కలెక్టర్ సమావేశ మందిరంలో మదనపల్లి అర్బన్, రూరల్ పరిధిలో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఉపాధి హామీ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, విఆర్ ఓలు, హౌసింగ్ ఇంజనీర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ....పేద వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, పేద వారి ఇంటి కల నెరవేరేలా అధికారులు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. మదనపల్లి అర్బన్, రూరల్ లో 7357 ఇల్లు మంజూరు అయితే ఇందులో 5942 రిజిస్ట్రేషన్ చేశారని, ఇంకా ప్రారంభం కానివి 549, బిబిఎల్ 893, బిఎల్ 3178, ఆర్ యల్ 492, ఆర్ సి 341, కంప్లీట్ 489 అయ్యాయి అన్నారు. మదనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 1805 ఇళ్లు కొత్తగా మంజూరు అయ్యాయన్నారు. 739 ఇళ్లు మ్యాపింగ్ కాలేదని, జియో ట్యాగింగ్ 573 ఇళ్లు కాలేదన్నారు. ప్రిపరేటరీ వర్కులన్నీ త్వరగా పూర్తి చేయాలన్నారు. 189 ఇల్లు మాత్రమే గ్రౌండ్ అయ్యాయని, ఇంకా 877 ఇళ్లు గ్రౌండ్ కావాల్సి ఉందన్నారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కలను నెరవేర్చేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వీఆర్‌ఓలు పర్యటించి ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. లేఅవుట్‌లకు ఏవైనా మౌలిక సదుపాయాలు అవసరమైతే మున్సిపాలిటీ నుంచి నిధులు కేటాయించి ఆ పనులు పూర్తి చేస్తామని, అలాంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

విశాలాంధ్ర-నందలూరు :: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు సూచన మేరకు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని చింతకాయపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో కనీసం పండగలు కూడా జరుపుకునే పరిస్థితి లేదన్నారు. జగన్ అధికారంలోకి రాగానే ఆ పథకాలన్నీ రద్దుచేసి నిరుపేదల కడుపు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక కారణాలు పెట్టి సంక్షేమ పథకాలకు కోతలు కోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, రైతులకు గిట్టుబాటు ధర రావాలన్న, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ, కాపులకు సబ్సిడీ లోను రావాలన్నా మళ్ళీ చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి చుక్క యానాది, మదన మోహనాపురం గ్రామ అధ్యక్షులు ప్రసాద్, ఉప సర్పంచ్ పెంచలయ్య, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, మండల ఉపాధ్యక్షులు బి. నరసయ్య , నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, గుండు సురేష్, నరసయ్య, కొండయ్య, నాగార్జున, గౌస్ బెగ్, బుశెట్టి కిరణ్,వెంకటేష్, శ్రీను, చంద్ర, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మంచి చదువు అందించాలన్నదే సీఎం తపన:ఎంపీపీ

విశాలాంధ్ర-నందలూరు :: ప్రతి విద్యార్థికి మంచి చదువు అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తపన అని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శంకర్ రెడ్డి అధ్యక్షతన ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 42 ట్యాబులు, ఉపాధ్యాయులకు పది ట్యాబులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయ వేలు, ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి, ఉపాధ్యాయులు అల్లం అశోక్ కుమార్, రౌఫ్ బాషా, సర్పంచ్ జంబు సూర్యనారాయణ, వైసీపీ నాయకులు ఆర్ముగం విశ్వనాథ్, గుణ యాదవ్, నడివీధి సుధాకర్, హిమగిరినాథ్ యాదవ్, గడికోట వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

విశాలాంధ్ర -రాయచోటిటౌన్: చిన్నమండెం మండల వ్యాప్తంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాలనుసారం గ్రామ మహిళా సంరక్షక కార్యదర్శుల ద్వారా మాదకద్రవ్యాలు వినియోగం మరియు వాటి పరిణామాలపై విస్తృతస్థాయిలో ప్రజలకు సవివరంగా వివరించినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. గ్రామ స్థాయిలో ఊరురా కరపత్రాలు పంపిణీ చేస్తూ మహిళలు యువకులు, విద్యార్థు లకు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వివరించారు సమాజంలో మరియు సామాజిక మాధ్యమాలలో ఆకట్టు కునేలా సందే హాలు పంపిస్తూ ఆకర్షణకు గురి అయ్యేలా చేస్తుంటారని అలా మీకు ఎలాంటి అనుమానాలు కలిగిన టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు

విద్యార్థులు అంకితభావంతో చదవాలి:డిఈవో

విశాలాంధ్ర -రాయచోటిటౌన్: లక్ష సాధన కోసం పట్టుదల అంకిత భావంతో ప్రతి విద్యార్థి చదవా లని జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి తెలిపారు. బుధవారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంటిదన్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రథమ స్థానంలో ఉంచేందుకు ప్రతి పాఠ శాల ప్రధానోపాధ్యాయులు,సబ్జెక్ట్ టీచర్లు ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలన్నారు. సకాలంలో ఉపాధ్యాయు లందరూ సిల బస్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - రామాపురం : స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం విశాలాంధ్ర క్యాలెండర్‌ను రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ పొందిన పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అని ప్రజలకు ఎంతో చేరువైన పత్రిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి రమణ, మండల ఉపాధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, జనరల్ సెక్రెటరీ సూరం సుబ్బారెడ్డి, అన్నమయ్య జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్, సర్పంచ్‌లు భూషణ్ రెడ్డి, మునీర్ భాష, వెంకట్ రెడ్డి, హయబ్ అలీఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడును కలిసిన చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం విజయవాడలో టీడీపీ రాష్ట్ర రథసారథి, అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడును బుధవారం ప్రముఖ విద్యావేత్త, రాజంపేట నియోజకవర్గం సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాజంపేట నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితి గురించి పలు సమాచారం, పలు సంభాషణ జరిగినట్టు తెలిపారు.రాజంపేట నియోజకవర్గ పార్టీ అభివృద్ధికి పలు సూచనలు సలహాలు అచ్చెన్నాయుడు ఇవ్వడం జరిగింది అన్నారు.

దళితులపై అరాచకాలు మానండి

తెదేపా నేత జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు దళితులపై నిజంగా ప్రేమ ఉంటే తాము చేస్తున్న అరాచకాలకు దూరంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. సుండుపల్లెలో వైకాపా నాయకులు సర్కస్ రాజకీయం చేస్తున్నారని, చెట్లు నరికించేది వాళ్లే నాటించేది వాళ్లే అని విమర్శించారు. ప్రజలకు వీలైతే మంచి చేయండి కానీ పేద ప్రజలకు కడుపు కొట్టే పనులు చేయకండి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతరుల భూములను అక్రమంగా ఆర్జించడం, ఇతరుల కడుపు కొట్టడం మంచి పరిణామం కాదని అన్నారు. వీలైతే భూములు లేని పేద ప్రజలకు ఒకటి రెండు ఎకరాల భూములు ఇప్పించి వారి జీవన ఉపాధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శివరాం నాయుడు, ప్రసాద్ రాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ క్యాలెండర్ విడుదల

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం వైకోట జనసేన టీం అధ్వర్యంలో తయారైన 2023 సంవత్సరానికి సంబంధించిన జనసేనపార్టీ క్యాలెండర్ల ను బుధవారం మైసూరువారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడి కాయలయార్డు సమీపంలోని కోడూరు జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర చేతులమీదుగా ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వై.కోట జనసేన టీం సభ్యులు రెడ్డిమణి, కిషోర్, నాగభూషణం, ఎన్‌ఆర్‌ఐ సభ్యులు బాలాజీ, మనోజ్, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, నగేష్, నాగరాజు, అజయ్, దినకర బాబు, రామసుబ్బయ్య, కిషోర్, మణి, శివకుమార్, మహేష్, సాయి, వెంకటేష్, చంద్రశేఖర్, శంకరయ్య, వీరేంద్ర, నరేంద్ర, తదితరులు పాల్గొని క్యాలెండర్లు విడుదల చేశారు.

ఘనంగా సైన్స్ మేళా వేడుకలు

విశాలాంధ్ర-కెవిపల్లి: కె.వి.పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ మేళాను ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన కార్యక్రమమును ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి మండలలోని అన్ని యాజమాన్యలలోని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు హాజరయ్యారు. అన్ని ప్రాజెక్ట్ లను పరిశీలించి బాగా తయారు చేసిన ప్రాజెక్టులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యశాఖాధికారి పి రెడ్డి బాషా పాటశాల ప్రధానోపాధ్యాయులు వై.వి.రమణ అన్ని పాటశాలల ఉపధ్యాయులు మరియు సిఆర్‌పిలు,విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారి మృతిపై ఫిర్యాదు

విశాలాంధ్ర-పీలేరు: అభం శుభం తెలియని 13 నెలల చిన్నారి బాలుడు మృతిపై తనకు అనుమానాలు ఉన్నాయంటూ బాలుడి నానమ్మ పోలీసు లకు బుధవారం ఫిర్యాదు చేసిన సంఘటన చోటు చేసుకుంది.అంత చిన్న బాలుడికి తాము పోస్టుమార్టం నిర్వహించలేమని పీలేరు ప్రభుత్వాసుపత్రికి వైద్యులు నిస్సహాయత వ్యక్తం చేయడంతో పోలీసులు తిరుపతిలోని ఎస్వీ మెడికల్ కళాశాలలోని ఫోరెక్స్ నిపుణులను ఆశ్రయించాల్సి వచ్చింది.ఈ విషయం పీలేరులో చర్చంశానీయం ఉంది. పీలేరు పట్టణం రాజీవ్ నగర్ కాలనీకి చెందిన మహేష్ కు చింతపర్తి గ్రామానికి చెందిన గీతతో రెండేళ్ల క్రితం వివాహమైంది. వారికి 13 నెలల వయసున్న కార్తికేయ బాలుడు కలడు. అనారోగ్య కారణాలవల్ల మహేష్ మూడు నెలల క్రితం చనిపోయాడు. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఆడుకుంటూ నిద్రలోకి జారుకున్నాడు. సాయంత్రం అవుతున్న కార్తికేయ లేకపోవడంతో అతని తల్లి గీత పీలేరు ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ తరుణంలో కార్తికేయ మృతిపై తనకు అనుమానాలు ఉన్నాయని అతని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి మృతికి కారణాలు తెలియాల్సి ఉందని అతని నాన్నమ్మ రమాదేవి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.దీంతో కేసు నమోదు చేసుకుని పీలేరు పోలీసులు తొలుత పీలేరు ప్రభుత్వాసుపత్రిని ఆశ్రయించగా చిన్న బాలుడని పోస్టుమార్టం చేయలేమని తెలపడంతో పీలేరు పోలీసులు తిరుపతిలోని ఎస్వీ మెడికల్ కళాశాలలో ఫోనిక్స్ ప్రొఫెసర్ల సాయం కోరారు. ప్రస్తుతం కార్తికేయ మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వాసుపత్రిలో మార్చి గదిలో భద్రపరిచారు.

స్టేడియం నిర్మాణాలకు డిపిఆర్‌లు సిద్ధం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలో ఇరవై ఐదు ఎకరాలలో రూ 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్టేడియం నిర్మాణాల నిమిత్తం డి పి ఆర్ లు సిద్ధం అయ్యాయి.సదరు డి పి ఆర్ లను ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి కి స్టెప్ సి ఈ ఓ సాయి గ్రెస్ అందజేశారు.డీ పి ఆర్ లను ప్రభుత్వ పెద్దల వద్దకు తీసుకెళ్లి త్వరితగతిన స్టేడియం నిర్మాణాల పనులును మొదలుపెడతామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు ఫయాజ్ బాష, ఫయాజుర్ రెహమాన్,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వాహనం, 16 ఎర్రచందనం దుంగలతో సహా ఇద్దరు తమిళనాడు స్మగ్లర్లు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు అటవీశాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకట రమణ కు వచ్చిన రహస్య సమాచారం మేరకువారి సిబ్బందితో పీలేరు పట్టణం చిత్తూరు రోడ్డు మార్గం ఎంజేఆర్ కాలేజ్ దగ్గర వాహనాలు తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో అశోక్ లై లాండ్ వాహనంలో అపగ డ్రైవర్ ఫరారయ్యారు వాహనంలో16 ఎర్రచందనం దుంగలు తరలిస్తుం డడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరు తమిళనాడు తిరున్నామలై కు చెందిన ఇద్దరు స్మగ్లర్ల ను అదుపులోకి తీసుకొని కేసునమోదు చేసినట్లుఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకట రమణ తెలిపారు. వాహనం తో సహా16ఎర్రచందనం దుంగలు సుమారు 25లక్షలు ఉంటుందని అన్నారు.ఈ దాడుల్లో ఎఫ్ బిఓ ప్రతాప్, ప్రొటెక్షన్ వాచర్స్ ప్రభు తేజ, దేవేంద్ర, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

కరోన పై భయం వద్దు

- ముందు జాగ్రత్తలు తీసుకోవాలి డాక్టర్ రమేష్ రెడ్డి సూచన

విశాలాంధ్ర-పీలేరు: నాలుగో దశ కోవిడ్ ఉధృతి దృశ్యా ఆందోళన వద్దని,ప్రతి ఒక్కరు నియంత్రణ చర్యలు పై అవగాహన పెంచుకోవాలని తలుపుల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు.మంగళవారం తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో "కరోన ఉధృతి-అవగాహనతో అడ్డుకట్ట"అంశముపై పీలేరు మండల ప్రజ లకు దిశ నిర్దేశం చేశారు. జలుబు, జ్వరం,లాంటి తేలికపాటి లక్షణాలతో వేగంగావ్యాప్తి చెందే క్రొత్త వెరియంట్ తో ఆందోళన వద్దని, పరిస్థితికి తగ్గట్టు అవగాహన అందరికి ముఖ్యమని,కోవిడ్ కట్టడికి, నివారణ, నియంత్రణకు తగిన నైపుణ్యత కలిగిన పారామెడికల్ సిబ్బంది గతంలో లాగా మెలకువలు కలిగి వున్నారని, ఉన్నత స్థాయి అధికారుల అదేశాలమేరకు చర్యలు చేపడతామని,ముఖ్యంగా వ్యాధి నిరోదక శక్తిని పెంపొందించు కోవడలో భాగంగా మంచి పౌష్టికాహారం, నీరు,8 గంటల నిద్ర,మొదలగు మెరుగైన జీవనశైలితో ప్రతి ఒక్కరు మసలుకోవాలని, ఇందుకుప్రతి ఒక్కరి సహాయ సహకారాలు భాగంగా అన్నివేళలా మాస్కు ధరించాలని, చేతులు శుభ్రత, భౌతికదూరం పాటించాలని, జలుబు,దగ్గు,జ్వరం,శ్వాస తీసుకోవడం కష్టంగా ఉండడం,గొంతునొప్పి మొదలగు లక్షణాలు ఉన్నచో తక్షణ నిర్లక్ష్యం చేయక దగ్గర్లో ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ చికిత్స సలహాలు పాటించాలని,డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ,కృష్ణయ్య పాల్గొన్నారు.

టిప్పర్ స్కూటర్ ఢీ

- వాలంటీర్‌కు, సోదరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీ కాంపల్లి సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటరును టిప్పర్ ఢీకొని స్కూటర్లో ప్రయాణిస్తున్న వాలంటీర్ చెంచయ్య ఆయన సోదరి జ్యోతిలకు తీవ్రగాయాలు అయినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు... రామాపురం మండలం గోపగుడిపల్లి పంచాయతీ కాంపల్లి హరిజనవాడ చెందిన వాలంటీర్ చెంచయ్య ఆయన సోదరి జ్యోతిలు స్కూటర్లు గువ్వల చెరువుకు వస్తుండగా కంపల్లి సమీపానికి రాగానే కడప వైపు నుంచి గోపగుడి పల్లెకు వైపు వెళుతున్న టిప్పర్ స్కూటర్ను ఢీకొంది. ఈ సంఘటనలో వారి ఇరువురికి కాళు విరిగాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు సంఘటన చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తమై 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-నందలూరు: విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్ల తిమ్మయ్య గారి పల్లి సర్పంచ్ గీతాల శిరీష నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి భ్రమరాంబదేవి లు తెలిపారు. బుధవారం మండలంలోని నల్లతిమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ కొత్త తిమ్మ రాచపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా పైరేత్రం, కిరోసిన్ ద్రావణం స్ప్రే చేయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విష జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉంటూ కాచి చల్లారిన నీటిని త్రాగాలని ప్రజలకు తెలియజేశారు. అనంతరం ప్రజలకు పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రభుత్వ పథకాలును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కోరారు.బుధవారం రాయచోటి పట్టణంలో రాయచోటి మున్సిపాలిటీ , రూరల్ మండలం, మరియు రామాపురం మండల కేంద్రంలో వేర్వేరుగా జరిగిన గ్రామ,వార్డు సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు . ఆదర్శంగా సీఎం జగన్ పాలన సాగుతోందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష అధ్యక్షతన జరిగిన రాయచోటి మున్సిపాలిటీ వార్డు సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చెయ్యని విధంగా సీఎం జగన్ సంక్షేమ విప్లవం తెచ్చి సంక్షేమ సారధిగా కొనసాగుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో నుంచి దిగిపోయేసరికి రాష్ట్రంలో 39 లక్షల పెన్షన్లు మాత్రమే పంపిణీ అయ్యేవని ,ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో 67.50 లక్షల పెన్షన్లు పంపిణీ జరుగుచున్నాయని, దీన్నిబట్టి చూస్తే దాదాపుగా ఈ ప్రభుత్వం పెన్షన్లును రెట్టింపు చేసిందన్నారు.ఒక రాయచోటి నియోజక వర్గంలోనే 44వేల పెన్షన్లు అందుతున్నాయని, మున్సిపాలిటీలో 8 వేల పెన్షన్లు పంపిణీ అవుచున్నాయన్నారు.వచ్చే జనవరి నుంచి రూ.2750 పెన్షన్ అందనుందన్నారు. పెన్షన్లపై ఎటువంటి సందేహాలు ఏఒక్కరూ పెట్టుకోవద్దని,ఏ ఒక్క పెన్షన్ పోదన్నారు. ఒకటవ తేదీనుంచి జరిగే పెన్షన్ వారోత్సవాలును విజయవంతం చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ సిపి నియోజక వర్గ పరిశీల కులు కరీముల్లా, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లాఖాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెన్నూరు అన్వర్ బాష, యువజన విభాగాపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి, బేపారి మహమ్మద్ ఖాన్, సుగవాసి శ్యామ్ తదితరులు వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం చేపడుతున్న పథకాలును విపులంగా వివరించారు.

సచివాలయానికి వచ్చే సర్వీసులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలి

- ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి
- మినికి విఆర్ఓ సస్పెన్షన్
- గ్రామ సచివాలయాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్

విశాలాంధ్ర -రామసముద్రం: అంగన్ వాడి కేంద్రాల పరిధిలో ఉండాల్సిన వయస్సుకు తక్కువ బరువు, తక్కువ ఎత్తు ఉన్న చిన్నారుల పై పర్యవేక్షణ చేయాలని మహిళా పోలీస్, ఏఎన్ఎంను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. బుధవారం రామసముద్రం మండలంలోని కాప్పల్లి మరియు చెంబకూరు గ్రామ సచివాలయంను జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, ఎస్ఎల్ఏ గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ ఆరాతీసి ఎన్ని ఇల్లు మంజూరు, ఎన్ని పూర్తి చేశారు, ఆర్.ఎల్ స్టేజిలో ఉన్నవి ఆర్.సికి తీసుకురావాలని, ఆర్.సి స్టేజ్లో ఉన్న ఇళ్లను వెంటనే కంప్లీట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. మినికి సర్పంచ్ జమున మినికి విఆర్ఓ తాగి విధులకు హాజరవుతున్నాడని రైతులకు అందుబాటులో లేదని కలెక్టర్కు ఫిర్యాదు చేసింది దీంతో వెంటనే విఆర్ఓ పాపారాయుడును సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు రామసముద్రం మండలంలో 25శాతం ఇళ్లు ఇంకా ప్రారంభం కాలేదని, త్వరగా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను కలెక్టర్ ఆదేశించారు. సచివాలయం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ఉన్నారు. ఎంత మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. వంటి వివరాలను ఏఎన్ఎం ను అడిగి తెలుసుకొని గర్భిణీ మహిళలలో రక్తహీనతను దూరం చేయడానికి పోషకాహారమైన భోజనం తీసుకునేలా మరింత అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ సమస్యలపై మాట్లాడుతూ విఆర్ ఓ మ్యుటేషన్ సరిగా చేస్తున్నారా? లేదా అనే విషయాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో బరువు తక్కువగా, ఎత్తు పెరగకపోవడం ఉన్న వారిని డాక్టర్ వద్ద రెగ్యులర్ గా చెకప్ చేయించి బరువు, ఎత్తు పెరిగే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. పింఛన్ల వెరిఫికేషన్ సాయంత్రంలోగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సచివాలయంలో సేవలు బాగా అందిస్తున్నారా లేదా వంటి వివరాలను కలెక్టర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డులకు సంబంధించి 30శాతం పెండింగ్ ఉందని, పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కార్డ్ ఇస్తున్నామని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు తరచూ పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన రుచిని చూడాలన్నారు. అలాగే సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే తప్పనిసరిగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. సచివాలయం ద్వారా రోజులో వీలైనన్ని ఎక్కువ సర్వీసులను సకాలంలో అందించాలన్నారు. మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన యశోదమ్మ తన కుమార్తె కీర్తనకు వాల్మీకి కులానికి బదులు వడ్డీ కులంగా పత్రం మంజూరు చేశారని కలెక్టర్ విన్నవించారు. ఆయన స్పందించి తక్షణం ధృవపత్రం మార్పు చేయాలని తహశీల్దార్ విశ్వేశ్వర శాస్త్రిని ఆదేశించారు కార్యక్రమంలో డీఎల్డిఓ లక్ష్మీపతి, ఎంపిడిఓ సురేష్ బాబు, తహశీల్దార్ విశ్వేశ్వర శాస్త్రి, ఈఓపిఆర్డి చలపతి రావు, ఎఓ మోహన్ కుమార్, ఎంఈఓ హేమలత, ఎపిఓ గౌరీ శంకర్,ఎపిఎం సుబ్రమణ్యం ,సర్పంచ్ నారాయణమ్మ, రమణమ్మ, కన్వీనర్ భాస్కర్ గౌడ్, వైస్ ఎంపీపీ రమణారెడ్డి పాల్గొన్నారు.

రైతులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

టిడిపి నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర- బి.కత్తకోట: వై సీపీ ప్రభుత్వంలో రైతులకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందని దీంతో ప్రతి రైతు పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉంటే వైసిపి ప్రభుత్వం రైతులతో చల్లగాటమాడుతుందని తంబళ్లపల్లి నియోజకవర్గం టీడిపి పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు దుయపట్టారు మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు బుధవారం బి కొత్తకోట మండలంలోని బయప్పగారిపల్లి పంచాయతీలోని ఉలవలవారిపల్లి పాముూరు వారి పల్లి తదితర గ్రామాల్లో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో ఇదేం కర్మ కార్యక్రమానికి ప్రజలలో మంచి స్పందన వస్తుందన్నారు ఈ స్పందన చూస్తూ ఉంటే రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం తప్పకుండా వస్తుందని ఆయన అన్నారు అలాగే వైసిపి ప్రభుత్వంలో రైతులకు గాని ఏ ఒక్క వర్గానికి గాని న్యాయం జరగలేదని దీంతో ప్రజలలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని దీంతో రైతాంగం అప్పులు ఊబిలో చిక్కుకొని ఆత్మహత్య లు వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు అన్నారు ప్రభుత్వం వెంటనే రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని రైతు కుగిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుకుమార్ క్లస్టర్ ఇంచార్జి కనకంటిప్రసాద్ ప్రధాన కార్యదర్శి దేవర ఇంటి కుమార్ మోహన్ కృష్ణ భాస్కర్ రెడ్డి ఎం నరసింహులు గోపాల్ తాతప్ప తదితరులు పాల్గొన్నారు.

తిరుమల పాదయాత్రకు కదిలిన పసుపుదండు

- 14వ పాదయాత్రలో బయలుదేరిన భక్తులు
- గోవిందనామ స్మరణ మార్మోగిన సుండుపల్లె
- ఆకట్టుకున్న వేష ధారణలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె తిరుమలలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంలో భాగంగా సుండుపల్లె మండలానికి చెందిన గోవిందుని మలధారణ పసుపుదండు తిరుమల మహా పాదయాత్రకు తరలివెళ్లింది. 14వ పాదయాత్రలో భాగంగా మాలధారణ చేసి ప్రతిరోజు ఉదయం సాయంత్రం భక్తి శ్రద్ధలతో పూజలు చేసుకుని వ్రతదీక్షను పూర్తి చేసుకుని ముడుపులతో బుధవారం ఉదయం గోవింద గురుస్వాములు, పాదయాత్ర నిర్వాహక బృందం ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభించారు. ఇందులో భాగంగా సుండుపల్లె శివాలయ ప్రాంగణంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారు జామువరకు మలధారణ భక్తులు గురు స్వాములచే ముడుపులు కట్టించుకున్నారు. అనంతరం శివాలయంలో పూజలు నిర్వహించి, ముడుపులకు హారతులిచ్చి భక్తుల గోవింద నామస్మరణలు..మంగళ వాయిద్యాల నడుమ శివాలయం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా వైశ్యా బజారులోని అమ్మవారికి పూజలు చేశారు. వైశ్యా బజారు, పింఛారోడ్, వినాయక నగర్, శివాజీ నగర్ ప్రాంతాల వాసులు మలధారణ భక్తులకు కర్పూర హారతులతో దిష్టి కొబ్బరికాయలు కొడుతూ పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతూ గోవింద నామస్మరణ చేశారు. శివాలయం నుంచి బైరాగుట్ట వరకు వెళ్లిన మలధారణ భక్తులు ఆంజనేయ స్వామికి పూజలనంతరం స్వామివారిని దర్శించుకుని పింఛా మార్గంలో సాధారణ భక్తులతో కలిసి కాలినడకన తిరుమలకు బయలుదేరారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ కాలినడకన మూడు రోజులలో తిరుమలకు చేరుకుని శుక్రవారం రాత్రికి భక్తులందరం వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుంటామన్నారు. పాదయాత్ర భక్తులందరికి దాతల బృందం మూడు

రోజులు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు.

కనకదాసు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాం

. దక్షిణ భారత రాష్ట్ర బీసీ నాయకులు జబ్బల శ్రీనివాసులు

విశాలాంధ్ర -మదనపల్లి: స్థానిక కురవ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం జబ్బల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని రాష్ట్రాల నుంచి ప్రజాప్రతినిధులు నాయకులు భారీగా వచ్చారని. అందరు సహకారంతో కనకదాసు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు గతంలో ఉన్న కమిటీలు రద్దు చేశారని. అన్ని జిల్లాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే కర్నూల్ లో ఉన్న కురుబ కురువ, మారాసి కురువ కుల ధ్రువీకరణ పత్రాన్ని ఆర్డీవో పరిధిలో ఉన్న దాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవతో ఎమ్మార్వో పరిధిలోకి తెచ్చారని తెలిపారు. కురవలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి త్వరలో పోరాటాలు సిద్ధం అవుతాము తెలిపారు రెండవసారి రాష్ట్ర కురువ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా జబ్బల శ్రీనివాస్ ను ఎన్నుకోనందున అందరికీ కృతజ్ఞతలు తెలిపారు

పెన్షన్ల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు

ఎమ్మెల్యే ఆగ్రహం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం జనవరి ఒకటో తేదీ నుంచి పింఛన్ మొత్తాన్ని పెంచుతుండటాన్ని జీర్ణించుకోలేక పెన్షన్లు తొలగిస్తున్నారంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేయడంపై ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మూడవ గ్రామ సచివాలయ పరిధిలోని ఎనిమిదవ వార్డులో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు అభివృద్ధి నిరోధకులని నిప్పులు చెరిగారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.ఆందోళన వద్దన్నారు.ఏ కారణంతో నైనా పొరపాటున పథకాలు అందని అర్హులకు కూడ పథకాలు అందిస్తామన్నారు.ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి నవరత్నాలు కలిగి ఉన్న బుక్ లెట్ ను అందించి భరోసా ఇస్తున్నారు.ఈ ప్రభుత్వంలో పేదవాడికి నష్టం జరగదన్నారు. వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకువచ్చామన్నారు. ముఖ్యమంత్రి విప్లవాత్మక నిర్ణయాలతో గొప్ప వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జెడ్పిటిసి రత్నమ్మ, తాసిల్దారు బి రామమోహన్, యండిఓ సిహెచ్ నాగార్జున రావు, సర్పంచి శివయ్య, ఉపసర్పంచి శివసాయి, పంచాయితీ సెక్రటరీ కె రామసుబ్బారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, ఎంపిటిసి లు మల్లికార్జున, జనార్దన్ రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ కెవి రమేష్, హౌసింగ్ ఏఇ మురళికృష్ణ, ట్రాన్స్ కో ఏఇ యోగానంద్, ఎమ్మెల్యే పిఎస్ ఎంసి కృష్ణయ్య, ప్రవీణ్ కుమార్, వైసిపి నాయకులు రమేష్ బాబు, నాగేంద్ర, రాజేంద్ర, వినోద్, రాజగోపాల్, వినోద్ ఖన్నా, డివి రమణ, సిద్దయ్య, చెంచురెడ్డి, శంకర, శంకరయ్య, సిద్ధూ,నవాబ్ ఇర్ఫాన్, తుమ్మల సురేష్, అరుణ, ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు.

ఝరికోన ప్రాజెక్టు కాల్వలు పూర్తయ్యేనా...?

సాగునీటి కోసం రైతులఎదురుచూపులు

విశాలాంధ్ర-సుండుపల్లి : కరువు ప్రాంతమైన మండల రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో బాహుదా నది పరీవాహక ప్రాంతం ఎగువ భాగమైన ఝరికోన ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారు పది సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ సాగు నీటి కాలువల నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టు ఏదైనా రాష్ట్రంలో ఉందంటే అది ఝరికోన ప్రాజెక్టు అని చెప్పొచ్చు. ప్రాజెక్టు పూర్తి అయినప్పటి నుంచి పది సంవత్సరాల్లో పూర్తిస్థాయిలో నిండి మొరవ రావడం ఒక్కసారి మాత్రమే దీంతో ఆ ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న ఆయకట్టు దారులు ఎంతో సంతోషపడ్డారు. ఇక తమ పొలాలు బీళ్ళు పెట్టవలసిన అవసరం లేదని కలలు కన్నారు. అయితే వాళ్ళు కన్న కలలు కలగానే మిగిలిపోయాయి. కాలువలు ఊసే లేకపోవడంతో వాళ్ల పొలాలు బీళ్లుగాన్లె మిగిలిపోయాయి. ఈ ప్రాజెక్టు కాలువలు పూర్తయితే సుమారు పదివేల ఎకరాలు సాగవుతుంది. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఝరికోన ప్రాజెక్టు నిండు కుండలా మారింది అయితే ఇప్పటికైనా నీటి కాలువల పనులకు మోక్షం ఎప్పుడొస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. కరువంటే టక్కున గుర్తుకొచ్చే ప్రాంతం ఏదైనా ఉందంటే రాయలసీమ అందులో బాగా వెనుకబడిన ప్రాంతం సుండుపల్లి అని చెప్పొచ్చు రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం చిత్తూరు జిల్లాలోని కెవిపల్లి మండలాలకు తాగునీరు సుండుపల్లె మండల రైతులకు సాగునీరు తాగునీరందించే లక్ష్యంగా నిర్మించిందే ఝరికోన ప్రాజెక్టు అని ప్రాజెక్టు 0.75 టిఎంసిల నీటి సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును 2006 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి, దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రారంభించారు 2010 నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యింది జరుగుతున్న ప్రాజెక్టు కట్టి పది సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఈ ప్రాజెక్టు సాగునీటి కాల్వలు లేక ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదు సుండుపల్లి మండలం సంబేపల్లి మండలాలకు కలిపి పది వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యంతో తొలుత ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు అదేవిధంగా ఎత్తిపోతల పథకం ద్వారా రాయచోటి పట్టణానికి త్రాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వ విప్ రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రతిపాదనలు పంపడంతో వెంటనే మంజూరు కావడం జరిగింది. ఇదిలావుంటే రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి గత తొమ్మిది సంవత్సరాలుగా హామీలకే పరిమితం కావడం గమనార్హం.

కాలువల నిర్మాణం ఎప్పుడో ...?

అప్పటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు మొదలైన ఆయన మరణం తర్వాత ఈ ప్రాజెక్టును పట్టించుకున్నవారు లేరన్న విమర్శలు ఉన్నాయి. 2009 లో ముఖ్యమంత్రి అయినా రోశయ్య కాలువ నిర్మాణం పనుల సర్వే కోసం పదిహేడు కోట్లు విడుదల చేశారు అప్పట్లో సర్వే పనులు కూడా పూర్తిచేశారు. అయితే కాలువల వ్యయం పెరగడంతో ఇప్పటికీ కాలువల పనులు మొదలు కాలేదు. రోశయ్య అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోగానే ఝరికోన ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం పూర్తిగా మారిపోయింది. కాలువలు ఊసే లేకుండా ఈ ప్రాజెక్టు నుంచి పీలేరు నియోజకవర్గానికి సాగునీళ్లు పేరుతో తీసుకెళ్లిపోయారు. దీంతో ఝరికోన ప్రాజెక్టు పైన రైతులు ఆశలు వదులుకున్నారు. అయితే 2014 ఎన్నికలకు ముందు ఈ ప్రాజెక్టు నుంచి సుండుపల్లె మండలానికి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అయితే కరవుతో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా ఈ ప్రాజెక్టు గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు ఐదు సంవత్సరాలు గడిచిపోయి ఈ ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణం జరిగితే సుండుపల్లి మండలంలోని రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. మండలంలో చాలాగ్రామాలలోని చెరువులకు నీరు ఇవ్వడంతో పాటు త్రాగునీటి పథకాలను ఏర్పాటు చేసుకోవచ్చు తమ ప్రాంతానికి కాల్వల ద్వారా నీటిని అందించాలని సుండుపల్లి మండల రైతులు ప్రజలు కోరుకుంటున్నారు.